జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 01.04.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృథ్వీరాజు. జి | సంపుటి - 01, సంచిక-39 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak







ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ - 1064 -104

Anti-Corruption Bureau, Telangana State
అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయం
రోడ్ నెంబర్ 12, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034
ఫోన్ నెంబర్ : 040-23251555, 9440446126
ఈ-మెయిల్ : dg_acb@telangana.gov.in



## వరంగల్ ఎంజీఎంలో దారుణం
## రోగి వేళ్లను కొరుక్కుతిన్న ఎలుకలు

- ఘటనపై ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం
- వెంటనే విచారణకు ఆదేశించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, మార్చి 31 (అక్షర వెలుగు):** వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో దారుణం చోటుచేసుకుంది.ఆస్పత్రిలో ఓ రోగి కాలిని ఎలుక కొరికేసింది. ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగి శ్రీనివాస్ వేళ్లను ఎలుకలు కొరుక్కుతిన్నాయి. ఇంత దారుణం జరిగినా ఆస్పత్రి సిబ్బంది పట్టించుకోవడంలేదని రోగి బంధువులు మండిపడుతున్నారు. శ్రీనివాస్ అనే రోగి చేతులు, కాళ్ల వేళ్లను ఎలుకలు కొరుక్కుతిన్నాయి. ఐసీయూ వార్డులో ఇలాంటి ఘటన జరగడం దారుణమని రోగి బంధులు వాపోయారు. ఈ విషయం డాక్టర్ల దృష్టికి తీసుకువెళ్లగా తామేమి చేయలేమని చెబుతున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. పైప్ లైన్ ద్వారా ఎలుకలు లోపలికి వచ్చి పేషెంట్లను కొరుక్కుతింటున్నాయని వైద్య సిబ్బందే చెబుతున్నారన్నారు. ఐసీయూలో పేషెంట్లను ఎలుకలు కొరుక్కుతింటుంటే.. (మిగతా 2వ

## పెట్రో ధరలపై
# భగ్గుమన్న కాంగ్రెస్

- దేశవ్యాప్తంగా దద్దరిల్లిన నిరసనలు
- పార్లమెంటులో నిలదీసిన కాంగ్రెస్ ఎంపీలు
- విజయ్ చౌక్ వద్ద రాహుల్ ఆధ్వర్యంలో ధర్నా
- మధ్యప్రదేశ్, చెన్నై, తెలుగు రాష్ట్రాల్లోనే నిరసనలు



**న్యూఢిల్లీ, మార్చి 31 (అక్షర వెలుగు):** ఇంధన ధరల పెరుగుదలపై కాంగ్రెస్ మండిపడింది. పదిరోజుల్లో తొమ్మిదిసార్లు పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ పిలుపుతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. పెంచిన ధరలను పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెంపు.. సామాన్యుడికి భారంగా మారిందని అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఢిల్లీలోని విజయ్ చౌక్‌లో ధర్నా నిర్వహించారు. అంతకుముందు పార్లమెంట్ ఉభయ సభల్లో కాంగ్రెస్ ఎంపీలు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెట్రో ధరలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కెమెరాల్లో నీతులు వల్లిస్తూ.. దేశాన్ని దోచేస్తున్నారని మోడీ సర్కారుపై రాహుల్ గాంధీ విమర్శలకు దిగారు. చమురు ధరలు భగ్గుమంటుంటే ఫకీరుని ప్రశ్నించినా మోడీ గురించి అన్నారు. జోలె పట్టుకుని మాయమాటలతో దేశాన్ని దోచుకునేందుకు బయల్దేరారంటూ దుయ్యబట్టారు. ఆసియాలోని పలు దేశాల పెట్రో రేట్లు, భారత్‌లో ఉన్న చమురు ధరలను పోల్చుతూ రాహుల్ ఓ ట్వీట్ చేశారు. 'పెట్రోల్ రేట్లను భారత కరెన్సీ ప్రకారం చూసుకుంటే.. అఫ్గానిస్థాన్ లో రూ.66.99, పాకిస్థాన్ లో రూ.62.38, శ్రీలంకలో రూ.72.96, బంగ్లాదేశ్ లో రూ.78.53, భూటాన్(మిగతా 2వ పేజీలో)

# మోడీజీ...
## ఆనాటి మాటలు ఏమయ్యాయి

- యూపిఎ హయాం నాటి ట్వీట్లను రీట్వీట్
- ఎట్రో ధరలపై ఘాటు విమర్శలు చేసిన మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, మార్చి 31 (అక్షర వెలుగు):** దేశంలో రోజురోజుకు ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలపై ట్వీట్లను ప్రధాని మోదీ గుర్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 2014కు ముందు ప్రధాని మోదీ చేసిన ట్వీట్లను రాష్ట్ర ఐటీ పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ రీట్వీట్ చేశారు. పెట్రో ధరల పెంపు విషయంలో యూపీఏ ప్రభుత్వాన్ని మోదీ ప్రశ్నించిన ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు. యూపీఏ ప్రభుత్వం పెట్రోల్ ధరలను భారీగా పెంచడంతో కోట్లాది మందిపై తీవ్ర ప్రభావం చూపుతుందని నాడు మోదీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని మోదీ చేసిన మరో ట్వీట్‌ను కూడా కేటీఆర్ రీట్వీట్ చేశారు. కేంద్ర వైఫల్యం వల్ల రాష్ట్రాలపై తీవ్ర భారం పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. పేదల అవసరాల పట్ల బాధ్యత లేకుండా బీజేపీ పాలిస్తోందన్నారు. బీజేపీ అధికారం కోసం అహంకారపూరితంగా(మిగతా 2వ పేజీలో)

## రాజ్యసభలో అనుభవజ్ఞులే ఎక్కువ

- వారి అనుభవమే ఉపయోగపడింది
- మంచి చట్టాలు తీసుకుని రావడంలో వారిదే ముఖ్యపాత్ర
- రిటైర్ అవుతున్న సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని మోడీ
- సభ్యులతో కలసి గ్రూపు ఫోటో దిగిన ఛైర్మన్ వెంకయ్య, ప్రధాని



**న్యూఢిల్లీ, మార్చి 31 (అక్షర వెలుగు):** మన రాజ్యసభలో చాలా అనుభవజ్ఞులైన సభ్యులు ఉన్నారని, మంచి చట్టాలు చేయడంలో వారి అనుభవం ఎల్లప్పుడూ ఉపయోగపడాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కొన్నిసార్లు అకడమిక్ నాలెడ్జ్ కంటే అనుభవానికే ఎక్కువ శక్తి ఉంటుందని ఆయన అన్నారు. ఈ రోజు రిటైర్ అవుతున్న రాజ్యసభ ఎంపీలు మళ్లీ తిరిగి(మిగతా 2వ పేజీ

## త్వరలో నీట్ షెడ్యూల్ విడుదల
### ఎప్రిల్ 2 నుంచి ప్రారంభం కానున్న ప్రక్రియ

**న్యూఢిల్లీ, మార్చి 31 (అక్షర వెలుగు):** దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ 2022షెడ్యూల్ త్వరలో విడుదలకానుంది. ప్రవేశ పరీక్షను జూలై 17న నిర్వహించే అవకాశం ఉన్నదని సమాచారం. నీట్ దరఖాస్తు పక్రియ ఏప్రిల్ 2 నుంచి ప్రారంభం కానున్నాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వర్గాలు తెలిపాయి. మే 7 వరకు అప్లికేషన్లు అందుబాటులో ఉంటాయని, కరెక్షన్స్‌కు ఐదు రోజులపాటు అవకాశం ఉంటుంద అధికారులు తెలిపారు. ఈ ఏడాది నుంచి అభ్యర్థుల గరిష్ఠ వయోపరిమితిని నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) ఎత్తివేసిన విషయం తెలిసిందే. దీంతో 17 ఏండ్లు నిండిన, ఇంటర్‌లో సైన్స్ సబ్జక్టులు చదివినవారు నీట్ దరఖాస్తు చేసుకోచ్చు. దేశవ్యాప్తంగా ఇంగ్లిష్, హిందీ, ఉర్దూతోపాటు స్థానిక భాషలైన తెలుగు, తమిళం, అస్సామీ, బెంగాలి, గుజరాతి, కన్నడ, మరాఠి, మలయాళం, ఒడియా, పంజాబీలో పెన్, పేపర్ విధానంలో ఈ పరీక్షను నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నేడు విడుదల చేసే అవకాశం ఉన్నది.

## అంబేడ్కర్
### విగ్రహావిష్కరణలో ఉద్రిక్తత
### విగ్రహానికి నిప్పంటించిన దుండగులు



**జోగులాంబగద్వాల, మార్చి 31 (అక్షర వెలుగు):** జిల్లాలోని కేటిదొడ్డి మండలం ఇర్కిచేడులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. రెండు వర్గాలుగా విడిపోయిన విగ్రహావి ష్కరణ కమిటీ సభ్యులు గొడవకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని... ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. కానీ ఎంతకూ వినని ఓ వర్గం వ్యక్తులు అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించారు. దీంతో అక్కడే ఉన్న ఓ పోలీసు అధికారికి నిప్పంటుకుంది. కాగా ప్రత్యర్థి వర్గం వారు వెంటనే స్పందించి.. అంబేద్కర్ విగ్రహానికంటుకున్న మంటలను ఆర్పేశారు. అనంతరం పెద్ద సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దుండగులను అదుపులోకి తీసుకుని పరిస్థితులను చక్కదిద్దారు.

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఇంటిపై దాడి
### 8మందిని అరెస్ట్ చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, మార్చి 31 (అక్షర వెలుగు):** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధికార నివాసంపై దాడికేసులో పోలీసులు ఎనిమిది మందిని అరెస్టు చేశారు. కశ్మీర్ ఫైల్స్ సినిమాలో అబద్ధాలున్నాయని సీఎం కేజ్రీవాల్ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేవైఎం అధ్యక్షుడు తేజస్వీ సూర్య నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలు ఆయన ఇంటిముందు బుధవారం నిరసనకు దిగారు. కశ్మీర్ పండిట్లను కేజ్రీవాల్ అవమానించారని, వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధికార నివాసం గేటును ధ్వంసం చేశారు. మరో గేటుపై కాషాయ రంగు చల్లారు. సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేశారు. సెక్యూరిటీ బారికేడ్లను దాటుకొని ఇంట్లోకి దూసుకెళ్లడానికి ప్రయత్నించారు. ఈ ఘటనలో పాల్గొన్న ఎనిమిది మందిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కాగా, ఈ వ్యవహారంపై సిట్ వేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే సౌరభ్ భరద్వాజ్ ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దర్యాప్తు స్వతంత్రంగా జరిగేలా చూడాలని, నిర్ణీత కాలవ్యవధిలోపు విచారణ ముగిసేలా(మిగతా 2వ పేజీలో

## విద్యుత్ ఛార్జీల పాపం కేంద్రానిదే

- బొగ్గు దిగమతులు, పెట్రో ధరలతోనే ఛార్జీల పెంపు
- ఉచిత విద్యుత్‌పై కేంద్రం పన్ను వేస్తోంది
- డిమాండ్‌కు అనుగుణంగగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



**సూర్యాపేట, మార్చి 31 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీల పెరుగగుదలకు బాధ్యత కేంద్రానిదేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు. బొగ్గు దిగుమతుల ధరలు, పెట్రో, డీజిల్ చార్జీలు పెరగడంతో పాటు.. కేంద్రం అడ్డగోలుగా పన్నులు విధించడం వల్లే తప్పనిసరి పరిస్థితుల్లో విద్యుత్ చార్జీలు పెంచాల్సి వచ్చిందన్నారు. తెలంగాణ విద్యుత్ ప్రాజెక్టులకు కేంద్ర సంస్థలు రుణాల నిలిపివేతపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ ఉచిత విద్యుత్ సరఫరాపై కూడా కేంద్రం కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. మంత్రి జగదీశ్ రెడ్డి సూర్యాపేటలో మీడియాతో మాట్లాడారు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. 17 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా సరఫరాకు సిద్ధంగా ఉన్నామన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలో ముందు వరుసలో ఉన్న తెలంగాణాను ప్రోత్సహించాల్సిన కేంద్రం.. సవతితల్లి ప్రేమ చూపుతుందన్నారు. రాష్ట్రానికి పవర్ ÷నాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ సంస్థల రుణాలను రాకుండా కేంద్రం అడ్డుకోవడం దారుణమన్నారు. తెలంగాణపై కేంద్ర కక్షపూరిత వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని(మిగతా 2వ పేజీలో)

## బాల్క సుమన్ బెదిరింపులకు భయపడం
### టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 31 (అక్షర వెలుగు):** టీఆర్ఎస్ నేత బాల్కసుమన్ బెదిరిస్తే తాము బెదిరేవాళ్లం కాదని టీపీసీసీ అధికార ప్రతినిధి సుదీర్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... టీఆర్ఎస్ నేతలు రేవంత్‌పై ఏమైనా ప్లాన్ చేస్తున్నారనే అనుమానం కలుగుతోందని తెలిపారు. డ్రగ్స్, కరెంట్, సంక్షేమ పథకాల మీద సవాల్ విసిరినప్పటికీ అధికార పార్టీ నుంచి సమధానం లేదన్నారు. కేసీఆర్ కుటుంబానికి బాల్క సుమన్ బానిస అని వ్యాఖ్యానించారు. బాల్క సుమన్ నీ నియోజకవర్గం అభివృద్ధి పై మాట్లాడదామా... రంజిత్ రెడ్డి(మిగతా 2వ పేజీలో)

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

## తెలంగాణ రాష్ట్రంలో చదువుకు మొదటి ప్రాధాన్యత

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**వికారాబాద్, మార్చి 31 (అక్షర వెలుగు):** గురువారం. వికారాబాద్ జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం (ఆన్ డిమాండ్ బుక్స్) హాల్ ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని నిరుద్యోగులు పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగులు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునితా మహేందర్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, జిల్లా కలెక్టర్ నిఖిల, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మురళి కృష్ణ గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర, ధరలను వెంటనే తగ్గించాలి


పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బట్ట విజయ్ గాంధీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి31 (అక్షర వెలుగు):**గురు వారం ఏఐసిసి పీసీసీ మరియు డీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బట్ట విజయ్ గాంధీ ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం వేపల గడ్డ గ్రామపంచాయతీలో పెరిగిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని గ్యాస్ సిలిండర్ కి దండ వేసి మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు అని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అధిక ధరలు పెంచి సామాన్యుడి జేబుకి చిల్లు పెడుతున్నారని అన్నారు పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యావసర ధరలను పెంచినట్లు రైతులు పండించిన పంటకు మద్దతు ధరను కల్పిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచించారు. నిత్యం వాడుకునే వంటగ్యాస్ ధరల పెంపుతో ఇంట్లో మహిళలు చాలా బాధ పడుతున్నారు ఆయన తెలిపారు. అదేవిధంగా విద్యుత్ చార్జీలు పెంచినందుకు రైతులు సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావున ఇప్పటికైనా పెంచిన టువంటి పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యావసర ధరలు మరియు విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎల్లప్పుడు అండగా ఉంది పెద్ద ఎత్తున నిరసనలు ఆందోళన కార్యక్రమాలు చేస్తూనే ఉంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాటి సత్యనారాయణ, ముర్రం. రాంబాబు, మడకం శివకృష్ణ, వర్స. ప్రకాష్, బొర్ర. సత్యనారాయణ, వీరయ్య సవల్లం . పొట్టయ్య మొండి. చంద్రమ్మ, కృష్ణ, తిరుపతమ్మ వేముండి. తిరుపతమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు అభివృద్ధి ఫలాలు


విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్, మార్చి 31 (అక్షర వెలుగు):** గురువారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన దళిత బంధు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి వాహనాలను పంపిణీ చేశారు. అనంతరం ధారూరు మండలం కెరెల్లి గ్రామ సమీపంలో దళిత బంధు పథకంలో ఎంపిక చేసిన లబ్ధిదారుడి కోళ్ల పరిశ్రమ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో. జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునితా మహేందర్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, జిల్లా కలెక్టర్ నిఖిల, అదనపు కలెక్టర్ మోతిలాల్, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మురళి కృష్ణ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాల వేలం

వికారాబాద్ జిల్లా ఎస్పి కోటి రెడ్డి ఐపీఎస్



**వికారాబాద్, మార్చి 31 (అక్షర వెలుగు):** వికారాబాద్ జిల్లా ఎస్పి కోటి రెడ్డి ఐపీఎస్ అధ్వర్యంలో వికారాబాద్ జిల్లా పోలీసు వివిధ కేసుల్లో పట్టుబడి యజమానులు వదలివేయబడిన / క్లెయిమ్ చేయని వివిధ రకాల వాహనాలను వివిధ పోలీస్ స్టేషన్ లలో కలిగి ఉన్నాయి. ఇవి వికారాబాద్ డి.టి.సిలో నిల్వ చేయబడ్డాయి. . జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఈ వాహనాలలో ఏదైనా అభ్యంతరం లేదా యాజమాన్యం హెూదా ఉన్న ఎవరైనా వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ముందు దరఖాస్తును దాఖలు చేయవచ్చు మరియు ప్రకటన తేదీ నుండి ఆరు నెలలు వ్యవధిలోపల వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు, లేని పక్షంలో వాహనాలు వేలం వేయబడతాయి అని గతములో పత్రిక ప్రకటన చేయడం జరిగింది. అంధులో భాగంగా ప్రకటన తేదీ పూర్తి అయినందున నేడు డి టి సి నందు వాహనాలను వేలం వేయడం జరిగింది. జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్ లలో వదలివేయబడిన / క్లెయిమ్ చేయని వివిధ రకాల వాహనాలను డిటిసి నందు ఉంచి జిల్లా కలెక్టర్ అనుమతితో వేలంపాట నిర్వహించేందుకు జిల్లా ఆర్టీవో సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది సమన్వయంతో మూస కంపెనీ ఆధ్వర్యములో 361 వాహనాల వేలం నిర్వహించడం జరిగింది. 330 స్క్రాప్ట్ వాహనాలు 31 రోడ్ వర్కింగ్ వాహనాలను వేలము వేయగా 2719500/- రూపాయలు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి ఎం.ఎ. రషీద్ డి టి సి అదనపు ఎస్పి శ్రీ. మురలీధర్ డి టి సి డిఎస్పి విజయ్ కుమార్ ఆర్ ఐ అత్చ్యుత రావు ,ఆర్ఐ భారత్ భూషణ్ మరియు ఆర్ ఎస్ ఐ, ఎస్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మృతిని కుటుంబానికి 20లక్షల పరిహారం

చరవానికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31 (అక్షర వెలుగు):** అశ్వాపురం మండలంలో ఎస్సి కాలనీకి చెందిన గొల్లపల్లి రఘు ,బిటిపిఎస్ రోజు వారీ పనులకు వెళ్తూ ప్రమాదశాత్తూ కెమికల్ మీద పడటంతో గత కొన్ని రోజులగా హైదరాబాద్ లో ప్రముఖ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ రోజు మృతిని కుటుంబానికి న్యాయం చెయ్యాలని మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో బిటిపిఎస్ వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా యువజన విభాగం అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ ఇట్టి విషయం పై స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు ను చరవాని లో సంప్రదించగా తను హైదరాబాద్ లో ఉండి కూడా తన అనుచరులతో ప్రవేట్ కంపెనీ అధికారులతో చర్చలు జరిపి మృతిని కుటుంబానికి 20 లక్షలు నష్ట పరిహారం ఇప్పించటం జరిగింది. బి.హెచ్.సి.ఎల్. మృతిని భార్యని రోజువారీ కూలీగా తీసుకునేందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా యువజన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ మాట్లాడుతూ , విషయం చెప్పగానే తన అనుచరులను చర్చలకు పంపించిన స్థానిక ఎమ్మెల్యే కాంతారావు కి ధన్యవాదాలుతెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ తెరాస సీనియర్ నాయకులు తాళ్లపూడి యాదగిరి గౌడ్, ముద్దకుల కృష్ణ, బర్ల సురేష్, నియోజక వర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి, సీపీఐ సీనియర్ నాయకులు బి అయోధ్య ,కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇక్బల్ తదితరులు పాల్గొన్నారు.

## ధృవీకరణ పత్రాలు జారీలో జాప్యం చేయొద్దని, పెండింగ్ ధృవీకరణ పత్రాలను వారం రోజుల్లో జారీ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తహసిల్దార్లుకు ఆదేశం




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31 (అక్షర వెలుగు):** కలెక్టరేట్ సమావేశపు హాలులో ప్రాజెక్టులకు భూ సేకరణ, ధృవీకరణ పత్రాలు జారీ, మీ సేవా కేంద్రాలు ఏర్పాటుకు పరీక్ష నిర్వహణ, నూతన రేషన్ దుకాణాలు ఏర్పాటు, ధరణి, రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలు, లబ్ధిదారుల ఎంపిక, మన ఊరు, మనబస్తీ - మనబడి తదితర అంశాలపై రెవిన్యూ, ఇరిగేషన్, విద్యుత్, గిరిజన ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, సర్వే, జాతీయ రహదారుల ఇంజనీరింగ్, సింగరేణి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్మాణ పనులు షెడ్యూలు ప్రకారం జరుగుతున్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు, షెడ్యూలు ప్రకారం జరుగుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. జిల్లాలోని ఖాళీగా ఉన్న మీ సేవా కేంద్రాలు ఏర్పాటుకు నోటిఫికేషన్ ప్రకారం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అభ్యర్థులను ఎంపిక చేసేందుకు పరీక్ష నిర్వహణకు తేదీలను ఖరారు చేయాలని ఈడియంకు సూచించారు. ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరుకు విద్యార్థులకు జారీ చేసిన ధృవీకరణ పత్రాలపై తహసిల్దారులు నివేదికలు ఇవ్వాలని చెప్పారు. మ్యుటేషన్ కొరకు ఆన్లైన్ చేసిన రేషన్ కార్డులు ధరఖాస్తులు ఆర, తహసిల్దారులు డిఎసీ లాగిన్కు సిఫారసు చేయాలని చెప్పారు. మండలస్థాయిలో విజిలెన్సు కమిటీలు ఏర్పాటుకు తహసిల్దారులు ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాలను డీలర్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు సూచించారు. ప్రభుత్వ భూములు పరిరక్షణకు చేపట్టిన చర్యలపై నివేదికలు ఇవ్వాలని తహసిల్దారులకు సూచించారు. నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లు ప్రారంభోత్సవాలు నిర్వహణకు శాసనసభ్యులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. విద్యుత్, మంచినీరు సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు ఇవ్వాలని చెప్పారు. కొత్తగూడెం, పాల్వంచలలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇళ్ల సముదాయాలకు మంచినీరు అందించేందుకు ఓహెచ్ఎస్ఆర్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని చెప్పారు. దరణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని చెప్పారు. మన ఊరు, మనబస్తీ - మనబడిలో ఎంపిక చేసిన పాఠశాలలకు కాంట్రాక్టర్లను ఎంపిక చేయాలని చెప్పారు. మెటీరియల్ సిద్ధం చేయాలని, పనుల్లో నాణ్యత పాటించాలని చెప్పారు. పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్డీ అశోక్ చక్రవర్తి, ఇరిగేషన్ సిఈ శ్రీనివాసరెడ్డి, పిఆర్ ఈఈ సుధాకర్, గిరిజన ఇంజనీరింగ్ విభాగం ఈఈ తానాజీ, సర్వే అండ్ ల్యాండ్ అధికారి కుసుమకుమారి, ఆర్డీఓ స్వర్ణలత, అన్ని మండలాల తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి భూమి రియల్ మాఫియా చేతుల్లో బంది


మమ్మల్ని ఎవ్వరు ఏమి చేయరనే రియల్ ఎస్టేట్ మాఫియా ధిమా చేతులెత్తేసిన అధికారులు




**మెదక్, అందోల్ మార్చి 31(అక్షర వెలుగు):** నియోజకవర్గం టేక్మాల్ మండలం కాదూలుర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రియల్ మాఫియా రెచ్చిపోతోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కాదూలురు శివారులో పారేస్ట్ భూమిలో రారాజుగా దర్జాగా.మట్టీ రోడ్డు వేయటం జరిగింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తన భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం, తన వ్యవసాయ భూమిలోకి వేళడానికి ,పారేస్ట్ భూమిలో మట్టీ రోడ్డు వేసిన అధికారులు మాత్రం కనేత్తి చూసినా దాఖలాలు లేవని స్థానికుల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి అడవి పరివాహక ప్రాంతంలో ఇష్టారాజ్యంగా వెలుగొందుతున్నారు పెద్ద ఎత్తున రోడ్డు వేసి రారాజుగా రియల్ మాఫియా చేయటం జరుగుతుంది. ఇట్టి సమస్యని అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమైవుతుందని పలువురు మండి పడుతున్నారు. అడవి శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఏమైనా మామూళ్లు అందుతున్నాయా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అడవి పారేస్టు భూమిలో రోడ్డు వేసి కొల్లగొడుతూ లక్షల రూపాయల విలువ చేసే పారేస్టు భూమిలో అక్రమార్జనతో రా.రాజుగా వెలుగొందుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మమ్మల్ని ఎవ్వరు ఏమి చేయరనే మాఫియా ధిమావ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మెదక్ జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

జిల్లా ఎస్.పి. శ్రీమతి రోహిణి ప్రియదర్శి ఐ.పి.ఎస్.



**మెదక్, మార్చి 31 (అక్షర వెలుగు):** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్.పి. శ్రీమతి రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్ గారు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

## ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రం పరిశీలన



**సంగారెడ్డి, అందోల్ మార్చి 31 (అక్షర వెలుగు):** నియోజకవర్గం చౌటకూర్, పుల్కల్, మండలాలకు చెందిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు రెండవ స్పెల్ ఆంగ్ల మాధ్యమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివంపేట్ పాఠశాలను గురువారం మండల విద్యాధికారి బి అంజయ్య సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యక్రమం వివరాలు పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఒకటి నుంచి 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యను కొనసాగుతుంది పట్టు సాధించాలని సూచించారు. ఆక్టివిటీ బెస్ట్ శిక్షణ కొనసాగిస్తూ ప్రతి ఉపాధ్యాయునికి ఈ కార్యక్రమంలో చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కోర్స్ డైరెక్టర్ ప్రభాకర్, మెంటార్స్ గోవిందరావు ,స్వప్న ఉషశ్రీ ,సిఆర్పిలు వినయ్, ప్రభాకర్, మల్లేశం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి వైయస్సార్ తెలంగాణ పార్టీలోకి చేరికలు



ములుగు జిల్లా మార్చి 31 అక్షర వెలుగు వెంకటాపూర్ మండల కేంద్రంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షుడు బల్ల ప్రతాప్ మరియు ములుగు మండల అధ్యక్షుడు కొండబోయిన దిలీప్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చేను స్వామి గ్రామ యూత్ అధ్యక్షుడు చేను నరేష్ తో సహా 50 మంది యువకులు ములుగు జిల్లా అధ్యక్షుడు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి వైయస్సార్ తెలంగాణ పార్టీ లోకి ఆహ్వానించారు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం సమానత్వం స్వయం సమృద్ధి మన నినాదాలు సంక్షేమం కోసం సమానత్వం కోసం అభివృద్ధి కోసం చేయాల్సిన అవసరం ఉందన్నారు వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా నాయకుడు బజారు శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్లు నిధులు నియామకాలు వస్తాయన్నారు ఏమైందో చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు కాంగ్రెస్ టిఆర్ఎస్ రెండు తోడు దొంగలు అని అన్నారు సంక్షేమ ఫలాలు అందాలంటే వైయస్సార్ తెలంగాణ పార్టీ అధికారంలోకి రావాలన్నారు వైఎస్ఆర్ తెలంగాణ చేరిన వారిలో గంప రాకేష్ మద్ద వేని శ్రీను దిగినీ సంపత్ చేను సాయి చీర రాజు చేను నగేష్ మామిళ్ల వెంకటేష్ అంతరగని హరీష్ గోగు నవీన్ తదితరుల పార్టీలో చేరినారు ఈ కార్యక్రమంలో అన్న తిరుపతి ఏస్కక బిక్షపతి మహమ్మద్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

## బాల కార్మికుల చేత పని చేయించినా.., పాఠశాలకు పంపకున్నా .. 50 వేల జరిమానాలి



**సంగారెడ,పుల్కల్ మార్చి 31 (అక్షర వెలుగు):** మండలం లోని బెంగుళూరు గ్రామంలో మేడికొండ న్యూట్రియన్స్ కర్మాగారం పుల్కల్ మండల విద్యాధికారి డి. అంజయ్య సందర్శించి అక్కడ బీహార్ నుండి వచ్చి పని చేస్తున్నా కార్మికుల పిల్లలు పాఠశాలకు పంపడం లేదు. గుర్తించడం జరిగింది. అని తెలిపారు . 13 మంది బాలబాలికలను గుర్తించడం జరిగింది .ఎనిమిదిమంది ప్రాథమిక పాఠశాల వయస్సు గల వారు ఐదు మంది బాలబాలికలు అంగన్వాడి నీ వయసు గలవారు వీరందరికీ ప్రయాణ సదుపాయాలను కల్పించి అందరినీ పాఠశాలలో చేర్పించి విద్యను అందించాలి అని అన్నారు కార్మికులకు సౌకర్యాలు వారి పిల్లలకు విద్య అందించడం యాజమాన్యం బాధ్యత అని అన్నారు బాల కార్మికులు పాఠశాలకు పంపక పోయి 50 వేల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతి రావు పులే పాటశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క



**వరంగల్, మార్చి 31 (అక్షర వెలుగు):** ఉమ్మడి వరంగల్ జిల్లా జిల్లా కేంద్రంలోని అరేపల్లి లోని మహాత్మా జ్యోతి రావు పూలే పాటశాల లో వార్షికోత్సవ కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ములుగు నియోజక వర్గం లో ఉన్న మహాత్మా జ్యోతి రావు పులే బాలికల పాఠశాల ను అక్కడ సరైన వసతులు లేక అరేపెల్లి మార్చడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ భావనలు నిర్మించాలి అని సీతక్క అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం సాధించవచ్చని తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చ వచ్చున్నారు కష్టపడి మంచి భవిష్యత్తు సాధించుకోవాలని కోరారు సీనియర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు మహాత్మ జ్యోతి రావు పులే పాటశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఉమ్మడి వరంగల్ జిల్లా మార్చి 31 అక్షర వెలుగు జిల్లా కేంద్రంలోని అరేపల్లి లోని మహాత్మా జ్యోతి రావు పూలే పాటశాల లో వార్షికోత్సవ కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ములుగు నియోజక వర్గం లో ఉన్న మహాత్మా జ్యోతి రావు పులే బాలికల పాఠశాల ను అక్కడ సరైన వసతులు లేక అరేపెల్లి మార్చడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ భావనలు నిర్మించాలి అని సీతక్క అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం సాధించవచ్చని తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చ వచ్చున్నారు కష్టపడి మంచి భవిష్యత్తు సాధించుకోవాలని కోరారు సీనియర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు.

## పెరుగుతున్న ఎండలతో ప్రభుత్వం హెచ్చరికలు

మధ్యాహ్నం వేళ బయటకు రావద్దన్న ఆరోగ్యశాఖ ● జాగ్రత్తలు పాటిస్తూ గడపాలని సూచించిన శ్రీనివాసరావు

**హైదరాబాద్, మార్చి 31 (అక్షర వెలుగు):**తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్న కారణంగా ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చిరించింది. ఎండలకు తోడు వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండటంతో ప్రజలు ఉక్కపోతకు గురవుతున్నారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, మంచిర్యాల జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిందని రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ రావు మీడియాకు వెల్లడించారు. ఈ ఆరు జిల్లాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని తెలిపారు. 2015లో వడదెబ్బ, సన్ స్ట్రోక్ డెత్స్ ఎక్కువగా సంభవించాయి. ప్రజలను ఎండలను దృష్టిలో ఉంచుకొని తమ టైమ్ టేబుల్ను సిద్ధం చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావొద్దన్నారు. ఈ మధ్య ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, అందువల్ల వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. తప్పని పరిస్థితుల్లో బయటకు వస్తే రక్షణ చర్యలు తీసుకోవాలని, నలుపు రంగు దుస్తులకు దూరంగా ఉండాలని సూచించారు. చెమట రాకపోవడం, నాలుక ఎండిపోవడం, పెదాలు పగిలిపోవడం, నీరసంగా ఉండటం, తలనొప్పి, వికారంగా ఉండటం, గుండెదడ, మూత్రం రాకపోవడం లాంటి లక్షణాలు వడదెబ్బ లక్షణాలు అని శ్రీనివాస్ రావు తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వారిని వెంటనే దగ్గర్లోని చల్లని ప్రాంతానికి తీసుకెళ్లాలి. పానీయాలు అందించాలి. గాలి బాగా తగిలేటట్లు చూడాలి. కుదుట పడకపోతే తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్యం అందించాలి. అప్పుడు వడదెబ్బ నుంచి బయటపడే అవకాశం ఉందని ప్రజారోగ్య సంచాలకులు పేర్కొన్నారు. ట్రాఫిక్ పోలీసులు, జర్నలిస్టులు, వైద్యులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కలుషితం లేని నీటిని మాత్రమే తీసుకోవాలని శ్రీనివాస్ రావు చెప్పారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com